
# రుక్మిణీ కల్యాణ మండపం కోలాహలంగావుంది. రంగురంగుల దీపాలు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. మెయిన్ హాలులో టేబులుమీద పుట్టినరోజు కేక్ అమర్చి పదిహేడు కొవ్వొత్తులు వెలిగించివున్నాయి.



దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో పేరున్న కొంతమంది హాజరయిన సందర్భంలో ఊటీలో వున్న అభిమానులు బాగానే వచ్చారు. కేక్ మీద నవ్యశ్రీ అని రాసి వుంది.

నవ్యశ్రీ పట్టుచీరలో వుంది. పట్టుచీర తళతళలాడుతోంది. నవ్యశ్రీ మొహం కళతప్పి వుంది పౌడర్, చెమ్కీ కోటింగ్ వెనుక ఆమె మొహం అలసటగా కనిపిస్తోంది. తల్లికోసం అతిథులలో కలియచూచింది. సమయం సాయంత్రం ఆరున్నరవుతోంది.

**ఎమ్. వి. వి. సత్యనారాయణ**

హాలులో అంబుజం ప్రత్యక్షమయింది.

"ప్రసాద్ కనిపించాడా అమ్మా?" అడిగింది నవ్యశ్రీ.

అంబుజం చెమటలు కక్కుతోంది. తల అడ్డంగా మాత్రమే తిప్పి "ప్రారంభించుదాం!" అంది.

నవ్యశ్రీ నిరుత్సాహంగా కొవ్వొత్తులు వూది ఆర్పింది. వెయిటర్స్ డ్రింక్స్ పంచుతున్నారు. కేకును తళతళలాడే కత్తితో కోసి ముక్కను నవ్యశ్రీ నోటికందించింది తల్లి. అతిథులుచప్పట్లు కొట్టారు. తరువాత డ్రింక్స్ తాగుతూ కబుర్లలో పడ్డారు.

నవ్యశ్రీ గుమ్మం వరకూ వెళ్ళింది. ఆమె కళ్ళు వెతుకుతున్నాయి. ప్రసాద్ లేడు. ఏమయ్యాడు? చిలక యింటికి వెళ్ళాడా? వనజ గదికి వెళ్ళాడా?

నవ్యశ్రీ పళ్ళు పటపట లాడించింది. ప్రసాద్ తనను వంచిస్తున్నాడు. నవ్యశ్రీ హుషారు తెచ్చుకుని గారేజిలోంచి స్వయంగా కారు తీసింది. అతిథులు ఎవరి ధోరణిలో వాళ్ళు తాగుతున్నారు. నవ్యశ్రీ కారులో బయలుదేరింది.

కొండలమీద నుంచి గాలి హాయిగా వీస్తోంది.

కొండవాలులో కట్టిన యిల్లు. పైన అందమైన కప్పు కప్పి వుంది. పగోడాలాగా పైకప్పు కోణం తీర్చి వుంది. నవ్యశ్రీ రోడ్డు మీద కారాపి ఆయింటి తలుపు తటింది ఇంట్లో దీపం వెలుగుతోంది. శ్మశాన నిశ్శబ్దం తాండవిస్తోంది. నవ్యశ్రీ చిరాకుగా గదులన్నీ తిరిగింది. వంటింట్లో ప్రవేశించబోయి గుమ్మంలోనే ఆగిపోయింది


వంటింట్లో దీపం వెలుగుతోంది. బల్లమీద స్టీల్ సామాన్లు సర్దవలసి వున్నాయి. ప్రక్కనే గ్యాస్ స్టౌ మౌనంగా చూస్తోంది. గ్యాస్ స్టౌ వున్న అరుగుకు కింద నేలమీద

# కత్తిమనిషి

అట్లకాడ పట్టుకున్న చెయ్యివుంది. నవ్యశ్రీ గుండె గుభేల్ మంది.

చిలక వెల్లకితలా పడివుంది. ఆమె ఒంటిన చీర చెదిరిపోయి వుంది. పొట్ట ప్రాంతంలోంచి నెత్తురు వుబికివుబికి చీరను తడిపింది. ఆమె కళ్ళు పగిలిన పత్తికాయల్లా వున్నాయి. ఒక చేతిలో అట్లకాడ వుంది. రెండో చెయ్యి గచ్చుమీద పడివుంది.

నవ్యశ్రీకి తల తిరుగుతోంది. కడుపులో దేవింది. తలలోంచి చెమటకారి చెక్కిళ్ళ మీదా, మెడమీదా ప్రవహిస్తోంది. నవ్యశ్రీకి అంతే తెలుసు. స్పృహ తప్పి నేలమీదకు వాలిపోయింది.



## 2

"గుడ్ మోణింగ్!"

డిటెక్టివ్ శిరీష్ తలెత్తి చూశాడు. శంకర రాజు! దక్షిణాదిన చలనచిత్ర పరిశ్రమలో అందెవేసిన చెయ్యి.

"గుడ్ మోణింగ్! రండి." శిరీష్ అతడికి కుర్చీ చూపించాడు.

"మీ కోసం వైజాగ్ వెళ్దామనుకుంటున్నాను. మా యూనిట్‌లో ఎవరో చెప్పారు, మీరు ఊటీలో ప్రస్తుతం బసచేసినట్టు" అన్నాడతడు కూర్చొంటూ.

"నేను మీకు ఏ రకంగా సహకరించగలనో చెబుతారా?"

"తప్పకుండా. మా యూనిట్‌లో నవ్యశ్రీ హీరోయిన్. ఆమెను నేనే తయారు చేసుకున్నాను. ప్రసాద్ అనే ప్రొడక్షన్ మేనేజర్‌తో ఆమె అతిగా సంబంధం పెంచుకుంది. ఇద్దరిమీదా చాలా వదంతులు రేగాయి. మీరు సినిమా పత్రికలు చదవరనుకుంటాను."

"చదవను; చూస్తాను. చెప్పండి!"

"వాళ్ళిద్దరూ ఎలా ఏడ్చినా నాకు నష్టం లేదు శిరీష్‌గారూ!" శంకర్‌రాజు గుప్పిళ్ళు బిగుసుకున్నాయి. "ఆమెను యితర భాషా చిత్రాలలో పరిచయం చేయాలనుకుంటున్నాను. అయితే ప్రసాద్ నాకు అడ్డం వచ్చాడు."

"ఎలా?"

"అతడే ఆమెను పరభాషలలో పరిచయం చేస్తాడట."

"ఆమెను పరభాషలలో పరిచయం చేసే హక్కు మీరే వుంచుకున్నారన్న మాట!"

"అవును. అతడు మరీ హద్దు మీరితే నవ్యశ్రీమీద చట్టబద్ధంగా చర్య తీసుకోవాలనుకున్నాను. అయితే అంతకంటె ఘోరమైన విషయం మరొకటి జరిగిపోయింది."

**డిటెక్టివ్ కథల పోటీలో రెండవ బహుమతి రు. 300/- పొందిన కథ**

"చెప్పండి. వింటున్నాను."


"నవ్యశ్రీ నటించిన బ్లూ ఫిలిం కాసెట్లు ఆంధ్రాలో స్వైర విహారం చేస్తున్నాయి."

"బ్లూ ఫిలిమా? మై గుడ్‌నెస్!"

"కడుపు కక్కుర్తి కాదది శిరీష్‌గారూ! అర్థంలేని ఆరాటం! ఆమె తన పేరూ పోగొట్టుకుంటుంది. ఆమె నటిస్తే నా బేనర్ పరువూ పోగొడుతుంది."

"ఎలా? మీకేం నష్టం?"

"అదేమిటండీ? నేను బాగా ప్రోత్సహిస్తున్న తార బ్లూ ఫిలింలో నటిస్తోంటే, ఆమెను నా చిత్రాలలో ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారు? ఆడవాళ్ళ సెంటిమెంట్లు దెబ్బతింటాయి. ఆమెను ఉదాత్తమైన పాత్రలలో రిసీవ్ చేసుకోరు."




"ఆత్మహత్య చేసుకుని వుంటాడు. అతడిచేతిలో సైలెన్సర్ అమర్చిన పిస్తోలుంది. కణత వద్ద కాల్చుకుని చనిపోయివుంటాడు."

"మీరన్నమాటలకే అతడు ఆత్మహత్య చేసుకునివుంటాడా ?"

"చెప్పలేను సార్ !"

"అతడిని మొదట ఎవరు చూశారు— అమీన్ ప్రాణంలేని స్థితిలో?"

"బట్లర్.... డ్రింక్స్ సర్వ్‌చేస్తూ లోపలకు వెళ్ళాడట. అతడికి వెనుకనే అంబుజం కూడా వెళ్ళింది. నవ్యశ్రీ తల్లి అంబుజం."

శిరీష్ సంఘటనలను జీర్ణంచేసుకుంటూ, "మనం వెళ్దామా ? పోలీసులు మీ కోసం ఎదురు చూస్తూ వుంటారేమో !" అన్నాడు.

శంకర రాజన్ లేచాడు. ఇద్దరూ బయటకు నడిచారు. శంకరరాజన్ కారు నడిపాడు.

రుక్మిణీ కళ్యాణ మండపం నిశ్శబ్దంగా వుంది. శవంమీద తెల్లటి గుడ్డ పరిచివుంది. శంకరరాజన్ వైపు చూచి కళ్ళెగరేశాడు. ఇన్‌స్పెక్టర్ బాలన్.

"మీరు ఎక్కడికి వెళ్ళిపోయారు?" అని ప్రక్కకు తిరిగి, "ఓ మిస్టర్ శిరీష్! మీరా ? చాలకాలానికి!" అని చెయ్యి చాపాడు బాలన్.

శిరీష్ అతడితో కరచాలనం చేశాడు. తరువాత గుడ్డ తొలగించి ప్రసాద్ శవాన్ని పరిశీలించాడు. ప్రసాద్ మొహం నిర్లిప్తంగా వుంది. ఎడమ కణతమీద నల్లటి మచ్చ. మచ్చ మధ్యలో రక్తంతో పూడుకుపోయినట్టు రంధ్రమూ వున్నాయి.

"పిస్తోలు మీద వ్రేలిముద్రలూ, అతడి

"ఆడ ప్రేక్షకులు బ్లూఫిలింలు చూడరు. మీకా బాధ వుండదేమో!"

"అదేం కాదు! చూచిన మగవాడు వూరుకోడు కదా! ప్రచారం చేస్తాడు."

శిరీష్ మాట్లాడలేదు. శంకరరాజన్‌కు తనకంటె బాగా ప్రేక్షక నాడి తెలుసు.

"మీకు ప్రసాద్ ఎంత భయంకరంగా మారాడో చెప్పగలిగానా!"

"అర్థమయింది. ఇప్పుడు నన్నుఏంచేయమంటారో మాత్రం తెలియలేదు."

శంకరరాజన్ నిట్టూర్చి, "ప్రసాద్ చచ్చిపోయాడు. అతడి చేతిలో పిస్తోలు వుంది. రుక్మిణీ కల్యాణమండపంలోనే అతడి శవం వుంది."

డిటెక్టివ్ శిరీష్ వులిక్కిపడ్డాడు. కుర్చీలో ముందుకు వాలాడు. వాచీ చూసుకున్నాడు. రాత్రి ఎనిమిదిన్నరవుతోంది.

"పోలీసులకు తెలియపరచారా ?"

"ఆఁ. శవ పంచాయితీ జరుగుతోంది. ప్రసాద్‌మరణం గురించి నా మీద అపోహ పడటానికి ఆస్కారం వుంది. అందుకే ఇదంతా చెప్పుకువచ్చాను."

"అపోహ? ఎందుకు?"

"సాయంకాలం అయిదు గంటలప్పుడు అతడితో ఘర్షణపడ్డాను. అతడిపట్ల నాకున్న సందేహాలన్నింటినీ వ్యక్తపరచాను."

"అతడేమన్నాడు?"

"నా ఆరోపణలలో నిజం లేదన్నాడు. అంతగా నవ్యశ్రీ ఇతర భాషలలో నటించినా, నేను చేయగలిగేదేమీ వుండదట. ఒక ఆర్టిస్టును నిబంధనల ఉక్కు చట్రంలో బిగించి వుంచలేనట !"

"బాగుంది. ప్రసాద్ ఎలా చనిపోయాడు?"

# సాహితీ క్విజ్

1. "సాహితీ సుగతుని స్వగతం" —అనే వ్యాస సంపుటి వ్రాసింది?
2. "నరుడు"-అనే చిన్న నవల వ్రాసిన ప్రముఖ రచయిత?
3. "మంచీ-చెడూ" అనే తెలుగు నవల వ్రాసిన, తెలుగు మాతృభాషకాని రచయిత?
4. "అల్పజీవి" నవలలో శ్రీ రాచకొండవారు ప్రధానంగా చిత్రించిన ముఖ్యమైనపాత్ర?
5. "సోషియో మిథలాజికల్ ఫాంటసీ"-గా పురాణం వ్రాసిన కొత్త నవల పేరు?
6. "మంజరీ మధుకరము"-అనే నాటకం వ్రాసినది?
7. "ఎటు చెల్లింతు టంకంబు ఏడు నూర్లు"-అని దుఃఖించిన ప్రముఖ ప్రబంధ కవి?
8. "డిగ్రీలులేని పాండిత్యము.... ఈ కాలన బుట్టి" అన్న కవి సమ్రాట్ ఎవరు?
9 "ఆచార్లుగారి అమ్మాయి"-అనే వచన కవితా రూపకం వ్రాసినది?
10. "ఊబిలో దున్న" నవలా రచయిత?

—ఎం. డి. సౌజన్య

సమాధానాలు :

1. తిరుమల రామచంద్ర
2. అడవి బాపిరాజు
3. శారద
4. సుబ్బయ్య అనే పాత్రను
5. జేబులో బొమ్మ
6. కోరాడ రామచంద్రశాస్త్రి
7. శ్రీనాథుడు
8. విశ్వనాథ సత్యనారాయణ
9. కుందుర్తి
10. వినుకొండ నాగరాజు

వేలిముద్రలూ సరిపోల్చాం. అతడివే పిస్తోలు మీద వున్నాయి. ఎవరయినా అతడిని హత్య చేసి వుంటే కణత వద్ద అంత ఖచ్చితంగా, అదీ అంతగా చర్మానికి దగ్గరగా పిస్తోలు అన్చి ప్రేల్చడం వీలు పడదు."

"ఎందుకని?"

"తనను హత్య చేస్తూ వుంటే హతుడు చూస్తూ వూరుకోడుగదా!"

"దటీజ్ గుడ్!" ప్రసాద్ శవం మీద గుడ్డకప్పాడు శిరీష్.

"మిస్టర్ శిరీష్! మీరు ఉదయాన్నే రాగలరా? అప్పటికి శవపరీక్ష నివేదిక వచ్చేస్తుంది."

"తప్పకుండా మిస్టర్ బాలన్."

"అంబులెన్స్!" అరిచాడు బాలన్.

"నవ్యశ్రీకి మెలకువ వచ్చిందా?" అడిగాడు శంకరరాజన్.

అంబుజం తలూపింది. టెలిఫోన్ మ్రోగింది. శంకర రాజన్ రిసీవరందుకున్నాడు. తరువాత బాలన్‌కి అందించాడు.

"ఎవరు?" అరిచాడు బాలన్.

"సార్! బీట్ కానిస్టేబులు-నెం. 310 సార్! పేరు గురన్న.

"ఆఁ! ఏమిటి?"

"సార్! మూడో క్రాస్‌రోడ్లో పదిహేడో నెంబర్ యింట్లో ఒక శవం వుంది సార్!"

బాలన్ పళ్ళు పటపటలాడించాడు.

## 3

అంబులెన్స్ వాన్ మూడో క్రాస్‌రోడ్లోకి మళ్ళింది.


"ఆ యిల్లే.... చిలకది!" అన్నాడు శంకరరాజన్.

అంబులెన్స్ పదిహేడో నెంబర్ పెంకుటింటి ముందాగింది. ఇన్‌స్పెక్టర్ బాలన్, డిటెక్టివ్ శిరీష్, శంకరరాజన్, పోలీసు సిబ్బంది ఆ యింట్లోకి నడిచారు.

చిలక నేలమీద వెల్లికితలా పడివుంది. మొహం పైకప్పువైపు చూస్తున్నట్టుగా కళ్ళు విప్పార్చుకుని వున్నాయి. ఆమె చేతికి అటు ప్రక్క స్టీల్ అట్లకాడ పడివుంది. ఆమె గుప్పిట మాత్రం బిగుసుకుపోయి వుంది.

"పదునైన కత్తి పొట్ట ప్రాంతంలో తీవ్రంగా గాయపరచింది. ప్రాణం వెంటనే పోయివుంటుంది" అన్నాడు పాథాలజీ సర్జన్.

"ఇల్లు వెతకండి-కత్తి దొరకాలి. చుట్టుప్రక్కల కూడా" అరిచాడు బాలన్. డిటెక్టివ్ శిరీష్, శంకరరాజన్ వంటగదికి కాస్తఅటుగా వెళ్ళారు.




పెరట్లోకి వెళ్ళే గుమ్మం తెరచివుంది. పెరట్లో మెత్తటిమట్టి, పూలమొక్కలున్నాయి. శిరీష్ వెనక్కితిరిగి పరిశీలనగా చూశాడు. సర్దవలసిన పాత్రలు సిమెంట్ అరుగు మీద వున్నాయి. స్టీల్ అట్లకాడ నేల మీద శవం ప్రక్కగాపడివుండవలసిన అవసరంఏమిటి?

చిలకతనను హత్యచేయబోతున్న వారిని అటకాయించబోయిందా? వేలిముద్రలనిపుణుడు స్టీల్ అట్ల కాడ మీద వేలిముద్రల కోసం ప్రయత్నం ప్రారంభించాడు. కెమెరామాన్ శవాన్ని వివిధకోణాలలో ఫొటోలు తీయసాగాడు.

"వేలిముద్రలు దొరికాయా?" అడిగాడు శిరీష్.

నిపుణుడు పెదిమ విరిచాడు. "రెండో ప్రక్క కూడా వేలిముద్రలు లేవు సార్!" అన్నాడు.

శవం గుప్పిట తెరిచాడు ఇన్‌స్పెక్టర్ బాలన్. గుప్పెట్లో షర్ట్ బటన్ వుంది. షర్ట్ నుంచి తెగినట్టు యింకా దారపుపోగులున్నాయి. బాలన్ మొహంలో వెలుగు ప్రత్యక్షమయింది.

"ఈ బటన్ ప్రసాద్ చొక్కా నుంచి వూడిపడిందే! చిలకను చంపి ప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నాడు." అన్నాడు.

"ఆత్మహత్య చేసుకోవడానికి కారణం ఏమిటి?" అడిగాడు శిరీష్.

"హత్య చేసి పట్టుపడతానన్న బెంగ!"

బటన్ అందుకున్నాడు డిటెక్టివ్ శిరీష్. బయటికి నడిచి అంబులెన్స్‌ని సమీపించాడు. ప్రసాద్ శవంమీది షర్ట్‌ని పరిశీలించాడు. పై నుంచి రెండో బటన్ తెగివుంది. దారపు పోగులకు సరిపోల్చుకుని తిరిగి వచ్చాడు.

బాలన్ చిందులు తొక్కుతున్నాడు. హత్య కుపకరించిన కత్తి దొరకలేదు. కానిస్టేబుళ్ళు వెర్రి మొహాలు వేసుకు చూస్తున్నారు. చిలకశవాన్నికూడా అంబులెన్స్‌లో చేర్చారు.

శంకరరాజన్ భారంగా నిట్టూర్చి "హీరోయిన్ పెడదారి పట్టిందని కంగారుపడ్డాను కాని. మొత్తం వ్యవహారం నా వ్యాపారాన్ని దెబ్బగొట్టేలాగా వుంది" అన్నాడు.

శిరీష్ అతడి భుజం తట్టి "చిలక హత్య మనకు దారి చూపించింది. ఆమె చేతిలో దొరికిన బటన్ ప్రసాద్‌తో పెనుగులాటలో యిరుక్కున్నది మాత్రం కాదు. సున్నితంగా దారాలు కత్తిరించి మరీ అరచేతిలో పెట్టారు. వాళ్ళే స్టీల్ అట్లకాడమీద వేలిముద్రలు కూడా చెరిపివేశారు." అన్నాడు.

"హత్య ఎవరు చేశారు?"

"పెరటి గుమ్మం తెరచి వుంది కదా! పదండి! ఇటు ప్రక్కనయినా ఆధారాలు దొరకవచ్చును."

## 4

"మీరు ప్రసాద్‌తో కలిసి ఆత్మీయంగా తిరిగేవారని విన్నాను. నిజమేనా?" అని అడిగాడు డిటెక్టివ్ శిరీష్.

నవ్యశ్రీ అయోమయం నటించి కనురెప్పలు తాటించింది.

"ఆత్మీయంగా తిరిగేవాళ్ళం! అంతవరకే!" అంది చివరకు.

"మీ యిద్దరి ఆత్మీయతా పెళ్ళివరకూ దారితీస్తున్నట్టుగా కొందరు వూహాగానాలు చేశారు. వాటి మాటేమిటి?"

"వూహాగానాలే! పత్రికలు కల్పించినవి!"

"రాత్రి మీరు పుట్టిన రోజు పండుగ జరుపుకున్నప్పుడు ప్రసాద్ యిక్కడ లేరా?"

"లేదు. ఎక్కడికో వెళ్ళాడని మా అమ్మ చెప్పింది. అంతకు ముందే అతడిని శంకరరాజుగారు తిట్టారట."

"అవును.... ప్రసాద్‌గారు ఆత్మహత్య చేసుకున్నారంటారా?"

"అలాగే అనిపిస్తోంది."

"ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితుల గురించి చెప్పగలరా?"

నవ్యశ్రీ కళ్ళు బేలగా చూశాయి. నిర్మాతలమీద విసిరే వాలు చూపు అది! డిటెక్టివ్ శిరీష్ పెదిమలు బిగించాడు.

"నాకేం తెలుసు?" అంది నవ్యశ్రీ.

"మీకు చాలా తెలుసు. ఆ సంగతి నాకు తెలుసు! పుట్టిన రోజు కేక్ కోశాక మీరు కల్యాణ మండపం వాకిట్లోకి వచ్చారు. పదే పదే ఎవరికోసమో చూస్తున్నారు. ఎవరి కోసం?"

"ఓ! అదా! ప్రసాద్ కోసం! అతను తన గదిలోనే శవం అయివుంటాడని ఎలా వూహించగలను? ..." ఆమె గొంతు వణికింది.

"అందుకే మీరు కారులో చిలక యింటి వరకూ వెళ్ళారా?"

"నేనా? ఏమిటి మీరనేది?" నవ్యశ్రీ గతుక్కుమంది.

"మీ కారు చిలక యింటికి యివతల ఆగివుంది. బీట్ కానిస్టేబుల్ గురవణ్ణ కారు హారన్ కొట్టాడు. ఎవరూ పలకకపోతేఅను మానపడ్డాడట. తిరిగి తిరిగి మరలఆయింటికి వచ్చేటప్పటికి కారులేదు. యింటి తలుపులు బార్లా తెరచి వున్నాయి. అతడు లోపలకు వెళ్ళి చూశాడు. చిలకం శవం కనిపించింది. బాలన్ కోసం ప్రయత్నించి చివరకు కల్యాణమండపానికి ఫోన్ చేశాడు."

"ప్రసాద్ ఆ దారినే వస్తారని అక్కడే కాచుకూర్చున్నాను. మధ్యలో దిగి...."

"చిలక యింట్లోకి వెళ్ళివచ్చారా?"

నవ్యశ్రీ తల వొంచుకుంది. "శవాన్ని చూశాను. వెంటనే తిరిగి వచ్చేశాను." అంది.

"వెళ్ళిన దారినే తిరిగి వచ్చారా?"

ఆమె తలూపింది.

శిరీష్ వ్యంగ్యంగా నవ్వి జేబులోంచి కవర్ తీసి అందించాడు. ఆమె తటపటాయించి కవరందుకుంది. కవర్‌లోంచి ఫొటో తీసింది. హైహీల్స్ముద్ర!

"ఇది మీరు వాడుతున్న జోడే. అవునా?"

ఆమె మొహం తెల్లగా పాలిపోయింది.

"చిలకయింటి పెరట్లో మీ జోడుముద్ర లున్నాయి. సిమెంట్ చప్టాల మధ్యసన్నటి కాలి బాటలో మీరు రాత్రి నడిచారు. అవునా?"

"నేను నడవలేదండి. నన్ను నమ్మండి! శవాన్ని చూచి స్పృహతప్పిపోయాను. ఇందాక అబద్ధం చెప్పాను. మెలకువ వచ్చేటప్పటికి కల్యాణమండపంలో వున్నాను."

"నిద్రలో నడిచే అలవాటుందా?"

"ఎప్పుడో చిన్నప్పుడు నడిచేదానినట."

"రాత్రి కూడా అలా నడిచి వచ్చి వుంటారా?"

"చెప్పలేను సార్!"

"కారు నడుపుకుంటూరాలేరుకదా. ఆలోచించి చెప్పండి!"

"నేను నడపగలననుకోలేదు. కాని నిద్రలో నడిచే అలవాటున్న వారిని—ఐమీన్ సోమ్నాంబులిస్టులను యింతకంటె కష్టమైన పనులను చేసినవారిని మీరడగాలి."

శిరీష్ తల పంకించాడు. నవ్యశ్రీ చాలా తెలివైనది. ప్రసాద్ ఆత్మహత్య చేసుకుని వుండటంలో అర్థంలేదు. అతడు ఆత్మహత్య చేసుకుని వుంటే అతడి షర్ట్ నుంచి బటన్ని ఎవరు కత్తిరించి వుంటారు? చిలకను హత్యచేసి ఆ నేరం ఎవరు ఎవరి మీదకు నెట్టుకున్నారు? ప్రసాద్ ఆత్మహత్యకు అంతకంటే ఏకాంత ప్రదేశం దొరకలేదా?

అతడిదీ హత్యే అనుకుంటే రెండు హత్యల వెనుక అతి తెలివితేటల ప్రదర్శన వుంది. సోమ్నాంబులిస్ట్‌ల తెలివా యిది? చిలక శవంముందు నవ్యశ్రీ స్పృహతప్పి వుంటే అది నిద్రావస్థ అవుతుందా? పెరట్లో మెత్తటిమన్నుమీద నవ్యశ్రీ నడిచివచ్చింది. చప్టాలమీద ఎందుకు నడవలేదు? అయినా ఆమె పెరటిగుమ్మంలోంచి ఎందుకు బయట పడింది?

శిరీష్ కళ్ళు మూసుకున్నాడు. ఆలోచనల కొసలు అందినట్లే అంది మాయమవుతున్నాయి.

"మీరు చిలకఇంట్లోకి ఎందుకువెళ్ళారు?"

"ప్రసాద్ ఇటీవల ఆమెతో గడుపుతున్నాడు."

"మీతో అతడికి మొహం మొత్తిందా?"

"..........."

"నవ్యశ్రీగారూ! మీరు బ్లూఫిలింలో నటించారా?"

నవ్యశ్రీ ఈసారి నిజంగానే నిర్ఘాంతపోయింది.

"మీకెలా తెలుసు?" అంది అతికష్టంమీద.

"చిలక డైరీ రాసుకుంది. ప్రసాద్ మీకు ఏం చెప్పాడు?"

"ఒక తెలుగు పిక్చర్‌లో నటిస్తే వచ్చే డబ్బుకు నాలుగయిదు రెట్లు డబ్బు వస్తుందని చెప్పాడు. ఆ డబ్బుతో యితర భాషలలో స్వయంగా చిత్రాలు తీసి మంచి పాత్రలలో ప్రేక్షకుల ముందుకు వెళ్ళాలని చెప్పాడు."

"ఎన్ని పిక్చర్లు నటించారు — బ్లూ ఫిలింస్?"


"మొత్తం పన్నెండు రీళ్ళు షూట్ చేశారు. అది ఎన్ని ఫిలింలుగా చూపిస్తారో అడగలేదు."

"మీరు ప్రసాద్ మాట విన్నారు. మానం అభిమానం వొదులుకున్నారు. అయినప్పటికీ మీమీద మోజు తగ్గింది. కారణం?"

"చిలకద్వారా అతడికి కొత్త అమ్మాయి పరిచయమయింది. ఆమె చుట్టూ ప్రసాద్ కొత్త ఆశలు అల్లుకుంటున్నాడు."

"ఆమె ఎవరో మీకు తెలుసా?"

"చూడలేదు. ఆమెను గురించి తెలుసుకోవాలంటే నాకు షూటింగ్‌లో ఒత్తిడిగా



వుంది. నమ్మి ఎవరికీ ఆ పని పురమా యించలేను. నా పరిస్థితి మీకు అర్థమయి వుండాలి సార్!"

"బ్లూ ఫిలిం పారితోషికం అందిందా?"

"అదీ అతడే కబళించేశాడు. ఏగ్గు విడి చినా ఫలితం దక్కలేదు."

"చిలకను మీరు హత్యచేశారా?"

నవ్యశ్రీ చిగురుటాకు లాగా వణికింది. అది నటన కాదని తెలుస్తోంది.

"ఆమెను నేను చంపలేదు."

"కాని ఆమెను చంపవలసినంత మోటివ్ మీకే వుంది. ఒప్పుకుంటారా?"

"ఆమె మీద నాకు కోపం వుంది. అంత మాత్రానికే ప్రాణాలు తీయగలనా?"

"ఆమె శవం గురించి మీరు ఎవరికీ చెప్ప లేదు. స్పృహ తప్పిపోయి వుండటమే అందుకు కారణమా?"

"అవును సార్! కల్యాణమండపానికి ఎలా వచ్చానో నాకే తెలియదు. పోర్టికోలో కారాపి నడుచుకుంటూ వెళ్ళి నా గదిలో బెడ్ మీద పడిపోయానట!"

"అవునట. కల్యాణమండపంలో కూడా అలాగే చెప్పారు." శిరీష్ ఓరకంట ఆమెను చూచి, "మీరు యీ మరణాల విషయంలో యింకా ఏమైనా చెప్పదల్చుకున్నారా?" అన్నాడు.

ఆమె తల అడ్డంగా త్రిప్పి "బ్లూఫిలిం విషయం ...." అంది.

"ఎవరికీ చెప్పను. ఆ చిత్రాలు యింత వరకూ చూడలేదు. యిక మీదట చూడను కూడా!"

ఆమె సిగ్గుతో తలమునకలయింది. చేతులు జోడించింది.

"మీ అమ్మగారిని పంపించండి!" అన్నాడు డిటెక్టివ్ శిరీష్. రెండు నిమిషాల తరువాత అంబుజం ప్రవేశించింది.

"ప్రసాద్ శవాన్ని మీరు చూశారు. అది ఎలా సంభవించిందో చెబుతారా?" అన్నాడు శిరీష్

"పుట్టిన రోజు కేక్ కోసి అమ్మాయి నోటికి ముక్క అందించాను. తరువాత వెనుక గదిలోకి వెళ్ళాను. అమ్మాయి అంతకు ముందే ప్రసాద్‌ను గురించి అడి గింది. ప్రసాద్ గది తలుపు తెరిచి వుంది.

"గుమ్మంవద్ద వెయిటర్ నిలబడివున్నాడు. అతడు నిర్ఘాంతపోయి లోపలకు చూస్తు న్నాడు. నేను అతడి వెనుకకు చేరి లోప లకు చూశాను. ప్రసాద్ గచ్చుమీద పడి వున్నాడు. అతడి చెయ్యి నేలమీద చాపి వుంది. ఆ చేతిలో పిస్తోలు వుంది. వెంటనే శంకరరాజన్‌గారి కోసం కబురు పెట్టాను. ఆయన అంతకు ఒక నిమిషం ముందే పోర్టికోలో ఎవరితోనో మాట్లాడుతున్నారట."

"శంకరరాజన్ గారు అంతవరకూ కళ్యాణమంటపంలో లేరా?"

"ప్రసాద్ మీద ఆయన కోపగించారు. తరువాత ఎటు వెళ్ళారో తెలియదండి!"

"ప్రసాద్ ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితులేమిటి?"

"నాకేం తెలుస్తాయి? అయినా అతడికి అమ్మాయిల పిచ్చి ఎక్కువని చెప్పుకుం టారు"

"అతడు మీ అమ్మాయిని కూడా వంచించాడు-మీకు తెలుసా?"

"వంచన, అది ఈ సినిమా రంగంలో అంతటా వున్నదే సార్! ఒకరిని ఒకరు ఎప్పుడూ వంచించుకుంటూనే వుంటారు"

"మీ అమ్మాయి విషయంలో అతడు ద్రోహం చేసినట్లు తెలిసింది. ఆమెను పెళ్ళి చేసుకుంటానని చెప్పి వంచించాడు. చిలక వెంట పడ్డాడు. ఇప్పుడు మరల ఎవరో కొత్త అమ్మాయిని పట్టాడట! అంతేకాదు మీ అమ్మాయికి రావలసిన సొమ్మును కూడా అతడే కబళించాడట."

"ఏమో సార్! అమ్మాయి నాకు ఏ విష యమూ చెప్పదు."

"మీ అమ్మాయి ప్రసాద్‌ను పెళ్ళి చేసు కుంటానంటే మీరు ఒప్పుకుంటారా?"

"ఏమో సార్! అంతా అమ్మాయి యిష్టం! ఆమెకు నేను అడ్డు చెప్పను."

"విన్న మీరు కల్యాణమండపంలోంచి బయటకు వెళ్ళారా?"

"లేదు"

"మీకు చిలక యిల్లు తెలుసా?...."

"నేను ఈ రోజు ఉదయమే ఊటీ వచ్చాను. అదయినా అమ్మాయి పుట్టిన రోజు కోసమే! నాకు చిలకతో మాట్లాడా లంటే అంత హితవుగా వుండదు. ఆమె చిత్రాల్లో చాల అసహ్యంగా బట్టలు కట్టు కుని నటిస్తుంది!"

శిరీష్ నిట్టూర్చాడు. అంబుజం కూతురు నవ్యశ్రీ అసలు బట్టలు లేకుండా నటించిన చిత్రాలున్నాయి. వాటి మాటేమిటి? చిలక యిల్లు తెలుసో, తెలియదో మాత్రం అంబుజం చెప్పనేలేదు.

"మీ అమ్మాయి ఆమె యింటికి వెళ్ళింది. అప్పుడు మీరు ఏం చేస్తున్నారు? ఎక్క డున్నారు!"

"పార్టీలో వున్నాను. అమ్మాయి ఎక్క డికి వెళ్ళిందో కూడా చూచే వీలు లేదు నాకు."

"మీరు ప్రసాద్ శవాన్ని చూసినప్పుడు సమయం ఎంత అయివుంటుంది?"

"చూడలేదు సార్!"

"చిలకను ప్రసాద్ హత్య చేసి వుండ వచ్చునని పోలీసులు అభిప్రాయ పడుతున్నారు. మీరేమంటారు?"


"నేనేం చెప్పగలను? అయినా ప్రసాద్ ఆమెను ఎందుకు హత్య చేస్తాడు?"

"ఈ మధ్య ప్రసాద్‌కీ, ఆమెకూ మధ్య కలతలురేగి వుంటాయి. మీకు తెలియదు కదా!"

ఆమె తలూపింది.

"మీ అమ్మాయి చిలకను చంపి వుంటుం దని పోలీస్ వర్గాలు మరో అనుమానం రేకెత్తించారు. ఆమె పెరట్లోంచి దొంగ తనంగా బయటపడింది. ఆమె జోడుముద్ర చిలక యింటి పెరట్లో దొరికింది. ప్రసాద్ కానీ, ఆమెకానీ చిలకను చంపివుంటే.... లేదా యిద్దరూ కలిసి పథకంవేసి వుంటే?"

ఆమె మొహం వెలవెల బోయింది. "అలా అయివుంటే ప్రసాద్ ఆత్మహత్య చేసుకోవడం ఎందుకు?" అంది.



"అవును. చిలక మరణం ఆలస్యంగా జరిగింది. ప్రసాద్ ఆమె కంటె గంట ముందు చనిపోయాడు. అతడు చనిపోయాకనే చిలకను మీ అమ్మాయి ఒక్కతే ప్రయత్నించి చంపేసిందేమో!"

"ఎందుకు చంపుతుంది సార్?"

"ప్రసాద్ మరణం వెనుక రహస్యం చిలకకు తెలియకుండానేమో? అన్నట్లు ప్రసాద్‌తో ఘర్షణపడి శంకరరాజన్ వొంటరిగా చిలక యింటికి వెళ్ళాడేమో.... మీకేమైనా తెలుసా?"

"తెలియదు. అయినా నాకు చెప్పి వెళ్ళరుకదా."

"మీ అమ్మాయి ఈ గొడవలో చిక్కుకొనకుండా వుంటేబాగుండును కదా!"

"అవునండి. అమ్మాయికి పాపం, పుణ్యం తెలియదండి!"

"ప్రసాద్, చిలక- ఈ యిద్దరి మరణాల గురించి మీరింకా చెప్పవలసిందేమైనా వుందా?"

"ఏమీ లేదండి. ఇది త్వరగా తెమిలితే మద్రాసు తిరిగి వెళ్ళిపోతాను."

"మీరింకా అటువంటి పని చేయకండి! మీ అమ్మాయికి నిద్రలో నడిచే అలవాటున్నదోలేదో తెలుసుకోవాలి. శంకరరాజన్ గారి ఎలిబీ. మీ ఎలిబీ పరిశోధించాలి.అంతవరకూ మీరు ఊటీ వదలి వెళ్ళకండి!"

ఆమె క్షణంపాటు ప్రాన్పడి అంతలోనే తేరుకుంది.

## 5

"నన్ను గురవణ్ణ అంటారు సార్!"

శిరీష్ అతడిని తలెత్తి చూచి, "రాత్రి మీరు చూచిన కారు అంబాసిడరేనా?" అన్నాడు.

"అవున్సార్ హారన్‌కూడా మ్రోగించాను. తరువాత నా దారిన నేను పోలీస్ స్టేషన్‌కి వెళ్ళాను. తిరిగి వచ్చేటప్పటికి కారు లేదు."

"ఆకారేనా? చిలక ఇంటికి సమీపంలో యింకో కారు వుందా?"

"చూడలేదు సార్"

"వెనుక ప్రక్క మరో కారు వుండి వుండాలి. కారు శంకరరాజన్‌గారిది."

గురవణ్ణ తెల్లబోయాడు."ఆయనకూడా రాత్రి యిక్కడ వున్నారా సార్?"

"ఆ విషయమే పూర్తిగా తెలియాలి! మీరు తిరిగివచ్చేటప్పుడు యిక్కడ కారు లేదు. తరువాత యింటివైపు వెళ్ళారు. శవం ఏ స్థితిలో వుంది?"

"శవం వెల్లకితలా పడి వుంది సార్! ఒక చేతిలో అట్లకాడ వుంది."

శిరీష్ వులిక్కిపడ్డాడు. "అట్లకాడ చేతిలో వుందా? కుడి చెయ్యేకదా!"

"అవును సార్!"

శిరీష్ ముందుకు జరిగి టెలిఫోన్ రిసీవరందుకున్నాడు. డయల్ చేశాడు. అటు ప్రక్కన నవ్యశ్రీ పలికింది.

"చిలక చేతిలో అట్లకాడ వుందికదూ మీరు చూసినప్పుడు!" అడిగాడు శిరీష్.

"వుంది సార్!"

"థాంక్స్." శిరీష్ రిసీవర్ పెట్టేశాడు. గురవణ్ణను పంపేసి టాక్సీలో శంకరరాజన్ ముందు ప్రత్యక్షమయ్యాడు.

"మీ కారు గురించి అడగటానికి వచ్చాను!" అన్నాడు శిరీష్.

"నా కారు కల్యాణ మండపం ఆవరణలో వుంది. నేనూ డిస్ట్రిబ్యూటరూ కలిసి అతడి కారులో లొకేషన్స్ చూడటానికి వెళ్ళాం."

"మీ కారుకు తాళంచెవులు వదిలి పెట్టేస్తారా?"

"అవునండి. మొదటినుంచి నా అలవాటదే! మా ప్రొడక్షన్ యూనిట్‌కి ఎప్పుడు అవసరం వచ్చినా నా కారువాడుకుంటారు."

"రాత్రి మీ కారు చిలక యింటికి వెనుక ప్రక్క ఆగి వుంది. కొండ వాలులో మీ ఫియట్ కారు టైర్లు ముద్రపడివున్నాయి.


## వెలువడినవి

* ఎస్.ఆర్.నంది

మేడమ్ సీతాదేవి.........15-00

హలో! డాక్టర్!!.........15-00

* ఘండికోట బ్రహ్మాజీరావు

విజయవాడ జంక్షన్.........20-00

* తురగా (మోచర్ల) జయశ్యామల

కరిగిపోయిన నీలి మేఘం.........19-00

చీకటిదీపాలు.........15-00

* మాలతీ చందూర్

ఎన్ని మెట్లెక్కినా.........16-00

* డా. కె. రవీంద్రబాబు

మనిషిలో మనిషి.........14-00

మే నెలలో విడుదలైన మా ప్రచురణలు.

ఎస్. ఆర్. నంది

ఎలకలొస్తున్నాయ్, జాగ్రత్త!...17-00

మాలతీ చందూర్

సద్యోగం.........15-00

డా. కె. రవీంద్రబాబు

డాక్టర్ ఇన్ లవ్.........13-00

ఎ. రాజకుమారి

ప్రేమ పరాజిత.........18-00

సుధారాగం.........15-00

**పల్లవి పబ్లికేషన్స్**

**ఏలూరు రోడ్, విజయవాడ-2**



## వివాహ సంబంధములు

వివాహసంబంధముల గురించి మీ కాలాన్ని, ధనాన్ని వృధా చేయనవసరం లేదు. అన్ని కులముల వారికి, అన్ని వయసుల వారికి మా వద్ద తగిన సంబంధములు వున్నవి.

బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రీయులు, కమ్మ, రెడ్డి కాపు మొదలగు అన్ని కులముల వారికి మా వద్ద ఏజంట్లు పనిచేయుచున్నారు.

వివాహముకాని వయస్సు మళ్ళిన స్త్రీ, పురుషులు మరియు వయస్సులో విడాకులు తీసుకున్న మరియు భార్య భర్త విహీసులు మరల వివాహము చేసుకొనుటకు మాతో సంప్రదించండి ఉత్తర ప్రత్యుత్తరాలు రహస్యముగా ఉంచబడును.

మా వద్ద రిజిష్టరు అయిన వాటికి సంబంధములు త్వరలో కుదర్చగలమని తెల్పుటకు సంతసించుచున్నాము. మీ పూర్తి వివరాలతోపాటు స్వయంగా కాని, స్వంత అడ్రసు కల స్టాంపు కవరుతో కాని సంప్రదించండి.

భారతీయ వివాహకేంద్రం

26-4-5 జానోలివ్‌వీధి, గాంధీనగరం

విజయవాడ-3

దానిప్రక్కనే ఎత్తుమడమల జోడు ముద్రా. మరో జత చెప్పుల ముద్రలూ వున్నాయి. నవ్యశ్రీ, మరొకరు మీ కారువైపు వచ్చారు. చిలక యింటి పెరట్లోంచియిద్దరూ బయట పడ్డారు."

"అంటే.... నా కారు...."

"హత్య చేసినవారికి బాగా వుపకరించింది. అన్నట్టు నవ్యశ్రీకి నిద్రలో నడిచే అలవాటుందా?"

"లేదు."

"రాత్రి మీరు పోలీసులకంటె ముందుగా చిలక శవాన్ని చూడలేదుకదా!"

"లేదు సార్! మీరు నన్నే అనుమానిస్తున్నారా?"

శిరీష్ నవ్వి రిసీవర్ క్రెడిల్ చేశాడు. తర్వాత కళ్యాణమండపం వైపు వెళ్ళాడు.

## 6

అంబుజం నిర్ఘాంతపోయి చూస్తోంది. డిటెక్టివ్ శిరీష్ వొంగి ఆమె జోళ్ళు అందుకున్నాడు. తోలు జోళ్ళు. అడుగుభాగంలో వున్న డిజైన్ గోతులలో మెత్తటిమన్ను అంటి వుంది.

"ఏమిటది?" అన్నదామె.

"రాత్రి మీరు శంకరరాజన్‌గారి కారులో చిలక యింటి వెనుక దిగారు. ఇంట్లోకి వెళ్ళారు. చిలక వంటింట్లో వుంది. మీ అమ్మాయి బ్లూ ఫిలింలో నటించినందుకు వచ్చిన పారితోషికం ఆమెకు యిచ్చాడు ప్రసాద్. ఆ డబ్బుకోసం, బ్లూ ఫిలింలో ఆమె నటించినందుకు వున్న ఆధారాల కోసం చిలకను అడిగారు. చిలక ఇవ్వలేదు. మీరు కత్తితో ఆమెను పొడిచారు. ఆమె అట్లకాడతో మిమ్మల్ని ఎదుర్కోవాలని ప్రయత్నించింది. మీరు ఆమెను మరల మరల కడుపులో పొడిచి చంపేశారు. అవునా?"

ఆమె మొహం అరచేతుల మధ్య దాచుకుంది.

"ప్రసాద్ వలన మీకు మనసు క్షోభించింది. కారణం చెబుతారా?"

ఆమె వెక్కివెక్కి ఏడ్చి కొంత సేపటికి నిభాయించుకుంది. "ప్రసాద్ వలన నా కూతురు గర్భవతయింది. ఆమెను పెళ్ళి చేసుకోనన్నాడు ప్రసాద్. అంతేకాదు బ్లూ ఫిలింలో నటించడం వలన గర్భవతయినట్టు దబాయించాడు. చిలకనూ, మరో కొత్త అమ్మాయినీ అతడు పైకి తీసుకువస్తాడట! నవ్యశ్రీ సిగ్గువిడిచి సంపాదించిన సొమ్ము వాళ్ళమీద ఖర్చు పెడతాడట. అతడు నిద్రపోయే సమయంచూశాను. అతడి పిస్తోలు పెట్టెలోంచి తీసి కణతకు గురి పెట్టాను. అంతలో బయట హాలులో సమావేశమయిన అతిథులు గుర్తొచ్చారు. సైలెన్సర్‌ప్రసాద్ పెట్టెలో వుంది. ప్రసాద్ గురించి నాకు పూర్తిగా తెలుసు. సైలెన్సర్ అమర్చి పిస్తోలు పేల్చాను. అతడి శవాన్ని మంచం కింద దాచి వుంచాను. పార్టీలో పాల్గొని బర్త్‌డే కేక్ కోయించాను. అమ్మాయి ఎవరికీ చెప్పకుండా చిలక ఇంటికి బయలుదేరింది. అంతకుముందే చిలకను చంపి వచ్చాను. చిలక శవం అక్కడ వుంటుంది. నా కూతురు దొరికిపోతుంది. శంకరరాజన్‌గారి కారులో వెంబడించాను. స్పృహతప్పిపోయిన నా కూతురును వెనక గుమ్మంలోంచి నడిపించుకువచ్చాను. నేను తీసుకొచ్చిన కారులో ఆమెను కూర్చుండబెట్టి పరిచర్యలు చేశాను. ఆమెకు పరిస్థితి విడమరచి చెప్పి సమాధానపరిచాను. ఆమెను ఆమె కారులో పంపించి నేను కారులో వెనుకనే వచ్చాను. ఆమె తల తిరుగుతోందని ఉదయం నుంచి చెబుతోంది. ఆమెను గదిలో పడుకోబెట్టి వచ్చాను. వెయిటర్‌ను ప్రసాద్ గదికి డ్రింక్ యిచ్చి పంపాను. అంతకు ముందే మంచం కింద శవాన్ని యివతలకు లాగి కనిపించేలాగా చేశాను" అంది.

డిటెక్టివ్ శిరీష్ నిట్టూర్చి. "మీ వ్రేలిముద్రలు శంకరరాజన్‌గారి కారులో దొరికాయి. నాకు పరిస్థితి అర్థమయింది. ప్రసాద్‌ని కాని. చిలకనుకాని చంపడంతో మీ సమస్య పరిష్కారం కాదు. చలనచిత్ర పరిశ్రమలో యిలాంటి అత్యాశాజీవులున్నంతకాలం యీ సంఘటనలు యిలాగే జరుగుతాయి" అన్నాడు.

తరువాత టెలిఫోన్ వైపు బరువుగా అడుగులు వేశాడు శిరీష్.

## మోతీలాల్ చమత్కారం

స్వరాజ్య పార్టీ నాయకునిగా మోతీలాల్ మొదటిసారిగా కేంద్ర శాసనసభలో ప్రవేశించిన రోజులవి. సిమ్లాలోని సెసిల్ హోటల్‌లో ఆయన గౌరవార్థం విందు జరిగింది. చమత్కారాలకు ప్రసిద్ధుడైన మోతీలాల్ ఆ విందు సమయంలో ప్రతినిధులకు ఏర్పాటు చేసిన మద్యం బుడ్లు చూశాడు. సన్మానానికి సమాధానమిస్తూ మోతీలాల్ ఒక పర్షియన్ గీతాన్ని వల్లిస్తూ "మద్యం ఉచితంగా ఇస్తే చివరికి మత గురువు కూడా సేవించగలడు" అని చమత్కరించాడు.


మోతీలాల్ ప్రసంగంలోని ఇతర విషయాలు ఎలావున్నా విందుకు వచ్చిన ఇతర విలేకరులందరూ ఈ విషయాన్ని పత్రికలకు పంపారు. అది చూసి, గాంధీజీ నొచ్చుకొని, "కర్మిష్ఠిగా వుండవలసిన మోతీలాల్ ఈ కర్మ కాండకు దిగడం ఘోరం" అని వ్యాఖ్యానించారు. కానీ, బెనిగళ్ళ శివరావు అనే విలేకరి మాత్రం మద్యం వార్తను పత్రికలకు పంపలేదు. తర్వాత కొన్ని రోజులకు శివరావు మోతీలాల్‌ను కలుసుకున్నప్పుడు "నా ప్రసంగంలో అంత గొప్ప విషయాన్ని రిపోర్ట్ చేయనివాడివి నువ్వేమి విలేకరివయ్యా" అని మోతీలాల్ అన్నాడు.



మోతీలాల్‌కు శివరావు ఈ విధంగా జవాబిచ్చారు: "నాకు జర్నలిజంలో గురువు అనిబిసెంట్. పరదాగా జరిగిన ఒక సోషల్ ఫంక్షన్ ఆధారంగా రాజకీయ ప్రయోజనాలు సాధించుకునే పద్ధతులను ఆమె అంగీకరించేవారు కాదు."

—పంతంగి రవీంద్ర శ్రీనివాస్

## చిటుకులు



### సొంతమే....

ఆ సొంతం యిది వారి
సొంత రచనే నండి!
ఆంగ్ల మూలం మీ కంట
పడిందాకానే లెండి!

—భండారు పర్వతాలరావు